# గలగలా గోదారి

శ్రీరమణ

ఆరున్నరడుగుల సూరపరాజుగారి కెదురుగా అరవైతాళ్ళ ఎత్తులో అవమానం నిలబడుంది. సదరు అవమాన కారణం. పాలేరు చేతిలో పలుపుతాడుతో బంధించబడి వుంది ఓ గేదె. ఆ అవమానాన్ని ప్రత్యక్షంగా భరించిన కన్నకూతురు. గోడకి జేర్లబడి తలవంచుకుని నిలబడుంది. రాజుగారి బారు మీసాల కింద. ఆ రంగుళాల చుట్ట-శ్రేష్ఠమైన లంకపుగాకు చుట్ట- వెలగడానికి భయపడుతున్నట్టుగా వుంది. చూర్లో కట్టిన గూట్లో పిచికలు కూడా చప్పుడు చెయ్యడం మానేశాయి. చెట్ల మీద ఆకులుకూడా కదలడమా. మానడమా అన్నట్టుగా కదుల్తున్నాయి. సాలలో ఆవులు. గేదెలు కూడా పాలేరు చేతిలో పలుపుతాడుకి కట్టబడున్న పశువు కేసి నిరసనగా చూస్తున్నాయి. సదరు పశువు ముట్టె కిందికి వంచి. సూరపరాజుగారికేసి బితుకు బితుకుమని చూస్తోంది.

పైన విశదీకరించిన దృశ్యకావ్య మంతా సూరపరాజుగారింట్లో దొడ్ల సావిట్లో జరుగుతోంది.


సూరపరాజుగారికి అపురూపంగా కూతురుపుట్టి. పెరిగి పెద్దదయింది ముద్దబంతి పువ్వులా. ఆ ముద్దబంతి పువ్వుని మూడూళ్ళవతల. మూడొందల ఎకరాలకి ఏకైక వారసుడయిన సుబ్బరాజుకిచ్చి పెళ్ళి చేసారు

పెళ్ళిలా చేసారని! ఎనిమిదొందల ఎకరాల సుక్షేత్రానికి అధిపతై. ఇద్దరు జమాజెట్టీల్లాంటి కొడుకుల తరవాత. మూడు తరాలు దాటాక. ముచ్చటగా పుట్టిన ముద్దుగుమ్మకి ఎంత ఘనంగా చెయ్యాలో అంత ఘనంగానూ చేసారు. అయిదు రోజులు ఊరు ఊరంతటికీ సంతర్పణే.

నాలుగు వీధులు కలుపుతూ పందిరేసి. నలభై ఊళ్ళ నుంచి బంధువుల్ని పిలిపించి. నాలుగు ఊళ్ళకి వినిపించేలా బేండు మేళం పెట్టించి. రాజమండ్రం రంగసాని రత్నానికి. ఆ తరవాత. కూతురికి సారె పెట్టి అంపకం పెట్టారయ్యా. పెళ్ళి ఎంత ఘనంగా చేసారో. సారె కూడా అంత

## పరువా-మరోటా

ఘనంగానూ ఏర్పాటు చేసారయ్యా. నాలుగొందల కావిడి పట్టెమంచం. పట్టు పరుపులు. అరణపు దాసీ మొదలైన వన్నిటితో పాటు మాంచి గేదెని కూడా .పంపా



రయ్యా. అదేనయ్యా....అదే ఈ తంటా తెచ్చింది. అదేనయ్యా-సాటి రాచకులంలో తల వంపులు తెచ్చింది. అదేనయ్యా-మూడు తరాల తపస్సైన ముద్దు గుమ్మని-అందులోనూ కాళ్ళ పారాణి తడి ఇంకా ఆరని కొత్త పెళ్ళికూతుర్ని-అడుగు పెట్టడంతోనే అత్తవారింట్లో తల వంచుకునేలా చేసింది. అదేనయ్యా- పెళ్ళి విస్తళ్ళవాసన వూరినింకా వదలక మునుపే ... తన

సూరపరాజుగారికి మా చెడ్డకోపమొచ్చింది. చుట్ట నోట్లోంచి తీసి తుపుక్కున ఉమ్మేశారు. "ఎదవకానాని.... ఎదవకానా" అన్నారు గట్టిగా. సదరు ఎదవకానైన గేదె ముట్టెని నేలకేసి పూర్తిగా వాంచేసింది.

"దాన్ని తిడితే లాభమేటి. నోరులేని గొడ్డు. ముందు సంగతాలోచించండి" అంది రాజుగారి భార్య గుమ్మం లోపట్నించి.

సూరపరాజుగారు తల వంకించి ఓ సారి గేదె కేసి చూసి. కండువా భుజం మీద సద్దుకుని. మీసాలోసారి దువ్వుకుని వీధికేసి కదిలారు.

సూరపరాజు వచ్చేసరికి పెద్దాపురం కుర్చీలో కూర్చుని. ఆ వూళ్ళో హరికథ చెపుతున్న దీక్షితులుగారితో రఘువంశ ప్రాశస్త్యం గురించి ముచ్చటిస్తున్నారు పుల్లయ్యగారు.

పుల్లయ్యగారు.ఆవూరి బ్రాహ్మణ్యంలో పెద్దవారు. రెండొందల ఎకరాల ఏకాండీ చెక్కకి హక్కుదారులు. వేదం ఘణంగా చదివినవారు. ఆ ఊరుమీద నుంచి వెళ్ళే యాత్రికులు పుల్లయ్యగారింట విస్తరి వెయ్యవలసిందే. ఆ చుట్టుపక్కలకి వచ్చిన పండితులుగాని. శాస్త్రవేత్తగాని ఎవరైనా సరే. పుల్లయ్యగారిని దర్శించడం ఆనవాయితీవారిని యధోచితంగా సత్కరించడం పుల్లయ్యగారి ఆనవాయితీ.

పుల్లయ్య గారికి. సూరపరాజు గారికి-ప్రమాదాలకి దారితియ్యని తగాదాలు! పంట కాలవల దగ్గర పొలం గట్ల విషయాల్లోనూ వున్నాయి. అయినా మన్ననల విషయంలోనూ, మర్యాదల దగ్గర ఎవరూ ఎవరికీ తీసిపోని స్నేహమూ వుంది.

లోపలి కొస్తున్న సూరపరాజుగార్ని చూసి. "రండి. రండి బావగారు- వూరికే రారు" అన్నారు పుల్లయ్యగారు.

"నమస్కారం బావగారు. మా పెద్ద

# అనామకుడి డైరీ

"తయారుగా వుండండి"

ఇది స్కౌట్స్‌కి ఎల్లప్పుడూ ధ్యేయం. "అన్ని వేళలా సేవచేయడానికి తయారుగా వుండు" అని దాని అర్థం.

మా కాకినాడ కాలేజీ స్కౌట్స్ అంతా ఎల్లప్పుడూ తయారుగానే వుండేవాళ్ళం. ఆ ట్రూప్‌కి లీడర్నీ, సెక్రటరీని నేనే.

పాపం మా స్కౌట్ మాస్టారు చాలా అనుభవశాలి. మాలో మేంగాని. మేం ఇతరులతోగాని తన్నుకోవలసిన సందర్భం వచ్చినప్పుడు మెళ్ళో "స్కార్ఫ్" తీసేసి మరీ తన్నుకోమని ఆయన సలహా!

స్కార్ఫ్ అనేది స్కౌట్స్‌కి చిహ్నం కావటంవల్ల స్కౌట్స్ ఉద్యమానికి అవమానం జరగకూడదన్న మాట స్కార్ఫ్ తీసేయడంతో మనం మామూలు మనిషి అయిపోతాం కాబట్టి. మామూలు మనిషికి మానావమానాల పట్టింపులేదు కాబట్టీ. స్కార్ఫ్ తీసేసిం తరవాత కావలసినంత తన్నుకోవచ్చు. ఇదీ ఆయన రూలింగ్:

ఒకసారి మా ట్రూప్ అంతా కాంపు వేయాలని నిశ్చయించుకున్నాం. కాలవ ఒడ్డునవున్న బంగళాలో "ట్రెజర్ హంట్"- అంటే గుప్త నిధిని వెదకడం అన్నమాట. అందుకోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నాం.

అయితే మా ప్రిన్సిపాల్‌గారు కాలేజి యూనియన్ డబ్బులు వృధా అయిపోతాయని శతవిధాల అడ్డంపడ్డారు. కాని. మా స్కౌట్ మేష్టారు మాకు ముందే వార్నింగ్ ఇచ్చారు.

"ఆ ముసలాడు పిసినిగొట్టు నంబర్

## 'స్కౌట్స్'

వన్! డబ్బులు అయిపోతాయని ఏడుస్తాడు. అవి మీ డబ్బులేగాని వాడి సొంత ముల్లెం కాదు. మీరు తగ్గకండి" అని మాకు నైతికంగా బలం చేకూర్చారు.

అయితే విద్యార్థి యువనాయకుల సంఘటిత శక్తిముందు ముసలి ప్రిన్సిపాల్ ఎంత! చివరకి ఆయనకి కావాల్సిన మొత్తం శాంక్షన్ చేయక తప్పింది కాదు.

కాని. భగవంతుడు ప్రిన్సిపాల్‌గారి పక్షం వహించాడు.

మా క్యాంపు రోజు పొద్దుటిన్నించీ ఒకటే ఈదురుగాలి హోరున వర్షం. ఆ గాలీ. వానాలోనే నిక్షిప్తనిధిని వెతకడానికి అందరూ శాయశక్తులా శ్రమించి. తడిసి ముద్దయిపోయాం. ఇక ఎవళ్ళ ఇళ్ళలోకి వాళ్ళు వెళ్ళిపోయి ఇంట్లో తిండి తినడమే ఆరోగ్యానికి మంచిదని నిశ్చయించుకున్నాం.

ఎవరి కర్ర- చేపాటి కర్ర- ప్రతి స్కౌట్‌కి విధిగా వుండవలసిన హంగుల్లో యీ కర్ర ఒకటి- (ఏమో. ఎప్పుడు ఎటుపోయి ఎటు వస్తుందో ఎవరూ చెప్పలేరుగదా) వాళ్ళు తీసుకుని వెళ్ళిపోతున్నారు. చివరగా నా కర్ర కోసం చూస్తే అది కన్పించలేదు.

మూర్తి అనే మాక్లాస్‌మేటు నా కర్ర తీసుకుని దర్జాగా వెళ్ళిపోతున్నాడు. వురుగెత్తికెళ్ళి "నా కర్ర ఎందుకు తీసుకుపోతున్నావురా అంటే మరి నా కర్ర ఎవరో తీసుకుపోయారు. నన్నేం చేయమంటావు." అన్నాడు.

నీతి: నీ వస్తువుని ఎవరైనా సంగ్రహించినప్పుడు. నువ్వు యింకొకరిది తీసుకోడంలో దోషం లేదు.

—వేమరాజు నరసింహారావు

అన్నారు పుల్లయ్యగారు నవ్వుతూ

"వేళాకోళాని కేంలెండి. సంగతినండి మరి.మన విజయమ్మని పంపేటప్పుడు అరణంగా మన పెద్ద గేదెని పంపాము కదండి. అదే కొంప ముంచిందండి. రెండు తప్పేలాల పాలిచ్చే గేదేకదా. ఘనంగా వుంటుందని పంపావండి. పాలేరెదవలు సెప్పారు కాదండి. అది చూలుకేసిందని.

గేదె అక్కడికి రేత్రికి జేరిందండి. మన్నాడు పొద్దుట పాలు పితికారటండి. తప్పాలాకూడా నిండలేదంటండి".

"అరె"

"వినండి మరి.వియ్యంకుడుగారు లోపలికొచ్చి. 'తప్పేలాలు సాలేట్లులేవు. గంగాళాలు తేవలసింది." అని విజయమ్మకి వినపడేలా అన్నారటండి. మన విజయమ్మ సంగతి తెలుసు కదండి. కన్న తల్లికి పౌరుషం వచ్చిందండి కంటనీరు కనిపించకుండా అత్తగారితో సెప్పారంటండి. 'ఇంటికెళ్ళొస్తానని' అత్తగారు మాట్లాడలేదంటండి. తలూపారండి. అంతేనండి. గేదెని తోలుకురమ్మని మన పాలేరుతో సెప్పి మైసూరెడ్ల బండెక్కి వచ్చేశారండి"

"హన్నా ఎంతపని జరిగింది."

"అందుకనండి బావగారు.మనదగ్గరున్న గొడ్డి గేదెని తవరివ్వాలండి. అది తీసుకుని విజయమ్మని తీసుకుని మేమే వెళ్తావండి. అవసరమయితే గంగాళాలు కూడా పంపిద్దామండి" అన్నారు సూరపరాజుగారు ఆవేశంగా మీసాలు కదుల్తోంటె.

"అదీ పౌరుషమంటే" అన్నారు పుల్లయ్యగారు తలూపుతూ.

"తవరు మరోలా అనుకోకండి. మన పల్లపు పొలంకింద నాలుగెకరాలు మన మద్దెన కొంచెం సిక్కగ్గా వుందండి. అది తవరికి రైటు సేయించేద్దావండి."

"ఛ. ఛ! అదేం మాట బావగారు. గొడవలు గొడవలే. స్నేహం స్నేహమే. మీ పసువొకటి మా పసువొకటీనా. ఇది మన పసువు. మన వూరి పసువూ కదండి. ఇందులో మరో విషయం జోడించకండి. సలక్షణంగా మన గేదెని తీసుకెళ్ళండి. విజయమ్మకి మేమిచ్చే కానుకండీ అది. రండి" అని సూరపరాజుగార్ని తీసుకుని గొడ్ల సావిట్లోకి వెళ్ళి పాలేరుతో చెప్పి. గొడ్డి గేదెని. దూడనీ అప్పగించారు పుల్లయ్యగారు.

రాత్రికి రాత్రే గొడ్డి గేదెని. దూడనీ వియ్యంకుల వూరికి తోలించి. చీకటుండగానే కూతుర్ని తీసుకుని మైసూరెడ్ల బండిలో అరటి పళ్ళ గెలలు వేయించుకుని. వియ్యంకుల వూరుచేరుకున్నారు సూరపరాజుగారు

గొడ్డి గేదె-సూరపరాజుగారి పసువులా దొడ్లసావిట్లో ప్రత్యేకంగా కట్టబడి వుంది. పాలేరు తప్పేలా తీసుకుని పాలు పిండటానికి బయల్దేరాడు. కొంచెంవెనకగా కబుర్లు చెప్పుకుంటూ. యథాలాపంగా అన్నట్టు పశువులశాలలోకి ప్రవేశించారు వియ్యంకుళ్ళిద్దరూ.

గేదెని చేపడమయ్యాక. పాలు పిండటం ప్రారంభించాడు పాలేరు. అతి తొందర్లోనే తప్పేలా నిండిపోయింది. పొదుగింకా నిండుగానే వుంది. మరో తప్పేలా తెప్పించారు. అదీ నిండటానికొచ్చింది.

సూరపరాజుగారు.వియ్యంకుడికేసి చూసి "పొరపాటయి పోయిందండి అమ్మాయిగారి సాదెలో ఆడోళ్ళు గంగాళాలెట్టడం మర్చిపోయినట్టున్నారండి. వెంటనే పంపిస్తానండి"! అన్నారు తల కొంచెం పక్కకి వంచి.

వియ్యంకులు మొహం చాటు చేశారు నవ్వు కనిపించకుండా.

సూరపరాజుగారు కూడా మొహం గంభీరం చేశారు బారు మీసాల మధ్య నవ్వునీ. గర్వాన్నీ అణచిపెట్టి.

ఆఁయ్. మరి వరువాఁ మరోటాండి.